# అతి తెలివి ★

రచన: శ్రీ రేగులపాటి కిషన్ రావు.

అప్పుడే నిద్రనుండి లేచిన రామారావు కుర్చీలో కూర్చుండి. సిగరెట్టు పెదవుల మధ్య బంధించి, అగ్గిపుల్ల వెలిగించి సిగరెట్టు అంటించి తాఫీగా పొగ వదిలాడు.

శారద రామారావు దగ్గరకు వచ్చిఅంది ఏమండోయ్ త్వరగా ముఖం కడుక్కొని రండి. కాఫీకావస్తోంది... ఆఁ! మీకీ విషయం తెలుసా? మన ఊళ్ళోకి ఒక సన్యాసి వచ్చాడట, ఆయనికేవో మహత్మ్యా లున్నాయట. శూన్యం నుండి వాచీలు, ఉంగరాలు సృష్టిస్తాడట..."

రామారావుకు మహత్మ్యాలన్నా, గారడీ విద్యలన్నా జానపద చిత్రాలన్నా చాలా ఇష్టం. ఆయన మనస్సులో సన్యాసిని చూడాలన్న కుతూహాలం పెరిగింది. అతడు కాలిపోతున్న సిగరెట్టును నేలపై పడేసి కాలితోరాసి కుర్చీలో నుండి దిగ్గునలేచి "నిజంగానా!" అన్నాడు ఆశ్చర్యపోతూ.

"నిజమేనండీ, అబద్దాలాడడం నాకెప్పుడైనా అల వాటుందా చెప్పండీ"

"అబ్బే నువ్వు సత్యహరిశ్చంద్రుని భార్యవు"

"కాదు మీ భార్యను"

"నేను చంద్రమతీదేవి భర్తను కాదంటావా?"

"కాదు. మీరు శారదాదేవి భర్తగారు.

"అదిసరేగాని శారదా! ఆ సన్యాసి ఎప్పుడొచ్చాడట"

"తెల్లవారుజామున నాలుగు గంటలకట"

"ఆయన బస ఎక్కడో తెలుసుకున్నావా?"

"మీకు చాలా ఇష్టమైన ఈ విషయాన్ని తెలుసుకోకుండా ఊరుకుంటానా?"

"ఎక్కడేమిటి?"

"రామాలయం వద్దనట."

"ఆయన తన మహత్మ్యాలు అవీ ఎప్పుడు చూపెడుతాడో తెలుసుకున్నావా?"

"ఏడు గంటలకు. మీరు త్వరగా ముఖం కడుక్కొండి" శారద వంటింట్లోకి వెళ్ళిపోయింది.

"రామారావు బావి వద్దకు వెళ్ళి ముఖం కడుక్కుంటుండగా సారద బావివైపు పరుగెత్తివస్తూ "పాము పాము" అంటూ కేకలు వేసింది.

రామారావు ముఖం కడుక్కోడవం ఆపి శారద వైపు చూస్తూ "ఏమిటి శారదా!" అన్నాడు.

"పాము నాగుపాము, అబ్బ ఎంత పెద్ద పామను కున్నారు. సామాన్లగదిల్లో బియ్యం డబ్బా దగ్గఱ పడుకొని వుంది, నేను బియ్యం కొఱకు వెళ్ళాను. కొంచెం తప్పిపోయిందిగానీ లేకపోతే నన్ను కాటువేసేదే అసలు అది ఎలుకను తిన్నట్టుంది కదలక మెదలక పడుకొని వుంది".

రామారావు కట్టెపట్టుకొని సామాన్లగదిలోకి శారద వెంట వెళ్ళాడు. అతడు పాము కొరకు అటుఇటు చూశాడు.

"బియ్యం డబ్బా దగ్గర చూడండీ. అది కదలక మెదలక పడుకొని వుంది కాస్త జాగ్రత్త"

రామారావు బియ్యం బడ్బావైపు చూశాడు. ఆడబ్బా దగ్గర కొంచెం చీకటిగా వుంది. ఆ చీకట్లో వున్న ఆకారం కాలసర్పము వలె నల్లగా వుంది. అతడు అడుగుల సవ్వడి కాకుండా బియ్యం డబ్బావైపు వెళ్ళాడు. చేతివున్న కట్టెతో-చీకట్లో కాలసర్పము వలె కనబడుతున్న ఆకా

---

"ఏమండి మీరు యింకా నిద్రపోలేదా" అన్నది.

మరుసటి రోజు సారద పరిస్థితి డాక్టరుతో చెప్పితే డాక్టరు "ప్రతీ సం॥ము పిల్లల్ని కనడం వల్లను, యింటి పనులు చేయడం వలనను, నరాలు బలహీనమైనది. కావున ఆమెకు పూర్తి విస్రాంతి అవసరం యిక మీదట పిల్లలుకలుగ కుండా చూసుకోండి. ఈ పర్యాయము పిల్లలుకలిగితే ఆమెకు పిచ్చిపట్టినను పట్టవచ్చును, లేక హిస్టరియా వ్యాది కలుగ వచ్చును" అని సలహా యిచ్చాడు.

భార్య దక్కాలని, యిక మీదట పిల్లలు కలుగ కుండా వుండాలని ఆఫీసుకు 1 వారం రోజులు సెలవుపెట్టి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసుకున్నాడు.

(సంపూర్ణం)

రాన్ని - నాలుగైదుసార్లు కొట్టి కట్టెతో వెలుగులోకి పెట్టాడు.

రామారావు ఆశ్చర్యపోయాడు. అది పాము కాదు త్రాడు.

శారద నవ్వుతూ వుంది.

రామారావు తెల్లబోయాడు. అప్పుడు తెలిసింది రామారావుకు ఆనాడు భార్య తనను ఫూల్ చేసిందని.

రామారావు బావి వద్దకు వెళ్ళి కాళ్ళుచేతులు కడుక్కొని వరండాలోకి వెళ్ళాడు.

"కాఫీ త్రాగడానికి వస్తారా?" శారద కేక వేసింది.

రామారావు వంటింట్లోకి వెళ్ళాడు.

శారద పొయ్యి ఊదుస్తూ కనబడింది.

"ఏమిటి శారదా! ఇంకా పొయ్యే ఊదుస్తున్నావా! కాఫీ త్రాగడానికి రమ్మంటివి కదా!"

శారద నవ్వుతూనే వుంది.

రామారావు ముఖం ఎరుపెక్కింది.

"కాఫీపొడి అయిపోయింది. తొందరగా వెళ్ళితీసుకరండి" అంది. శారద.

రామారావు బజారుకు వెళ్ళి కాఫీడబ్బాతో తిరిగి వచ్చాడు.

శారద, రవి కాఫీ త్రాగుతున్నారు.

"కాఫీపొడి లేదంటివి కదా శారదా! కాఫీ ఎలా చేశావు",

"కాఫీపొడి లేదని అబద్ధం చెప్పాను. అబద్ధాన్ని నమ్మినారు" అంటూ నవ్వింది శారద. రవి పకపక నవ్వాడు.

రామారావు కాఫీ త్రాగుతుండగా రవి తన మిత్రుల దగ్గరకు వెళ్ళాడు.

"రామారావు వీధిలోకి వెళ్ళబోతూ అన్నాడు" శారదా! నువ్వు సన్యాసి మహాత్మ్యాలను చూడడానికి రావా?"

"వంటిల్లు సర్దివస్తాను. మీరు నడవండి" అంది శారద.

రామారావు రామాలయం దగ్గరకు వెళ్ళాడు.

వచ్చే నెల 5వ తేది సాయంకాలం ఏడుగంటలకు ఊళ్ళోకి వస్తాడని తెలిసినది,

రామారావు ముఖం అరుణిమ దాల్చింది. శారద ఏది చెప్పినా నమ్మకూడదని నిర్ణయించుకున్నాడు. పుస్తకము పట్టుకొని వాలు కుర్చీలో కూర్చొండి పఠనంలో నిమగ్నుడయ్యాడు.

రామారావు ఇంటివెనుక ఆయనదే మూడెకరాల తోటవుంది. తోటకు నీరు పారించడానికి బావివుంది. బావికి కరంటు మోటారు వుంది. బావికి ఎనిమిది, పది మీటర్ల దూరములో గడ్డి పోచులున్నాయి.

కొద్ది రోజుల క్రితమే మొక్కజొన్నకోసి కుప్పలు వేశారు. ప్రస్తుతము తోటలో ఒక మూలకు కూరగాయల చెట్లున్నాయి.

రవి, అతని మిత్రులు తోటలో ఒకచోట బ్యాట్ మింటన్ కోర్టు తయారుచేసుకున్నారు.

రవి తన మిత్రులతో బ్యాట్‌మింటన్ ఆడుతూవుండగా, శారద కూరగాయల చెట్ల దగ్గరకు వెళ్ళింది. కొన్ని నిమిషముల తర్వాత బావిలో ఎవరో పడిపోయినట్టు శబ్దం అయింది, ఆటలాడుచున్న బాలురు కేకలువేశారు.

శారద తెంపిన వంకాయల క్రింద పడేసి బావి దగ్గరకు పరుగెత్తి వచ్చింది.

"శారద పిన్నీ! రవి బావిలో పడిపోయాడు వెంటనే వెళ్ళి బాబాయినీ రమ్మను" బావివద్ద నిలబడిన పిల్లలలో ఒకడు ఆందోళనగా అన్నాడు.

శారద శరీరం కంపించింది, కనుదోయిలో నీరు తిరిగింది ఆమె ఆలస్యం చేయకుండా భర్త దగ్గరకు పరుగెత్తి వణుకుతున్న కంఠంతో అంది. "రవి బావిలో పడిపోయాడు. తొందరగా రండి".

రామారావు పుస్తకము చదువుతూ కదలక మెదలక అలాగే కూర్చున్నాడు. శారద అతని చేతిలోని పుస్తకం లాగి క్రింద పడేసి "అయ్యో రండి...మనరవి... బావిలో పడిపోయాడండీ వానికి ఈత రాదన్న విషయం మీకు తెలియదా?" అంది.

"శారూ! ఇక నువ్వు ఎంత నటించినా లాభం లేదు. నన్ను ఫూల్‌ను చేయలేవు" అంటూ నవ్వాడు.

అతడలా నవ్వుతూ వుంటే అతనికెలా నచ్చచెప్పాలో శారదకు తోచలేదు.

"అయ్యో! నవ్వులాట కాదండీ ఫూల్ చేయడానికి అసలే కాదు, రవి బావిలో పడిపోయిన మాట నిజం

మీరు ఆలస్యం చేస్తే వాడు చేయిదాటి పోతాడు" అంటూ కన్నీరు కార్చిందామె.

"వండర్‌ఫుల్ చాలా అద్భుతంగా నటిస్తున్నావు శారదా! నువ్వింత అద్భుతంగా నటిస్తావని నాకింత వరకూ తెలియదు.

"నటనా!... నటన కానేకాదు. రవి నిజంగానే బావిలో పడిపోయాడు. దైవసాక్షిగా చెప్తున్నాను. తొందరగా రండి" అంది వెక్కి వెక్కి ఏడుస్తూ.

భార్య మాటలపై అప్పుడు నమ్మకం కలిగింది రామారావుకు హఠాత్తుగా అతని కనులు చెమర్చాయి. దిగ్గున లేచి తోటలోకి పరుగెత్తి వచ్చాడు. శారదకూడా పరుగెత్తి వచ్చింది. బావి వద్దవున్న దృశ్యాన్ని చూచి బావురుమని ఏడ్చారు.

బావికి మూడు, నాలుగు మీటర్ల దూరంలో వాటర్ టాంక్ ప్రక్కన గడ్డిపై రవిని పడుకోబెట్టారు పైన బట్ట కప్పబడివుంది. మిత్రులంతా ఏడుస్తున్నారు.

తల్లిదండ్రులు రవిపైబడి ఏడ్వసాగారు.

ఊపిరి బిగబట్టి చచ్చినట్టు నటిస్తున్న రవి హఠాత్తుగా లేచి కూర్చున్నాడు. బాలురంతా గొల్లున నవ్వారు.

శారద, రామారావు ఆశ్చర్యపోయారు. వారి ముఖాలపై ఏర్పడిన విషాదఛాయలు క్రమక్రమంగా తొలగిపోయాయి.

"ఓరి భడవల్లారా! మమ్మల్ని ఏడ్పించారు కదరా! ఇంతకూ బావిలో పడిందేమిటి? నేను బావి వద్దకు వచ్చినపుడు రవి ఎక్కడ దాక్కున్నాడు" అంది శారద కన్నీళ్ళు తుడుచుకుంటూ.

"మేమంతా నిన్న బాబాయిని ఫూల్ చేయాలనుకున్నాము. నువ్వు కూరగాయచెట్ల దగ్గరకు వెళ్ళగానే రవి ఓ బండను బావిలో పడేసి గడ్డివాముల చాటున దాక్కున్నాడు. ఆ చప్పుడు విని నువ్వు పరుగెత్తి వచ్చావు. రవి బావిలో పడ్డాడని మేము చెప్పాము నవ్వు నమ్మావు. నువ్వు బాబాయి దగ్గరకు పరుగెత్తగానే రవిని ఈ వాటర్ టాంక్‌లోని నీటితో తడిపి గడ్డిపై పడుకోబెట్టాం." అంటూ చెప్పాడొక అబ్బాయి.

అందరూ పకపక నవ్వారు.

రవి బట్టలు మార్చుకోవడానికి ఇంట్లోకి వెళ్ళాడు.

శారద కూరగాయచెట్ల దగ్గరకు వెళ్ళింది.



★

ప్రముఖ నిర్మాత
శ్రీ యం. యస్. రెడ్డి
సమర్పించు వర్ణచిత్రం
"అందగాడు"లో
కమలహాసన్, శ్రీదేవి.

★